# నేటి నుంచి నామినేషన్లు

- ఈ నెల 10వరకు స్వీకరణ.. 13న స్క్రూట్నీ, 15న ఉపసంహరణ
- 30న పోలింగ్.. డిసెంబర్ 3న కౌంటింగ్
- ఆలేరు, భువనగిరిలో ఆర్‌ఓ కేంద్రాలు

భువనగిరికలెక్టరేట్, నవంబర్ 2 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లో అభ్యర్థులు నుంచి నామినేషన్‌ల స్వీకరణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. భువనగిరి ఆర్డీఓ కార్యాలయం, ఆలేరులోని తాసీల్దార్ కార్యాలయాలను రిటర్నింగ్ కార్యాలయాలుగా మార్చారు. ఆయా కార్యాలయాల్లో శుక్రవారం నుంచి ఈనెల 10 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్‌ల ప్రక్రియ కొనసాగనుంది. ఈ క్రమంలో నామినేషన్‌ల ప్రక్రియలో భాగంగా ఈనెల 5న ఆదివారం నామినేషన్లకు సెలవు ప్రకటించారు.

### హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు..

నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు రిటర్నింగ్ కార్యాలయాల్లో అధికారులు హెల్ప్‌డెస్కును ఏర్పాటు చేశారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సలహాలు, సూచనలు అందించనున్నారు.

### జిల్లాలో 566 పోలింగ్ కేంద్రాలు...

జిల్లాలోని భువనగిరి, ఆలేరు రెండు నియోజకవర్గాల్లో 566 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. ఆలేరు నియోజకవర్గానికి 309, భువనగిరి నియోజకవర్గానికి 257పోలింగ్ బూతులను ఏర్పాటు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు బందోబస్తుతో పాటు మౌళిక వసతులు కల్పించనున్నారు.

### నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

నేటి నుంచి ఈనెల 10 వరకు నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేశాం. నామినేషన్‌లు దాఖలు చేసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యాలయంలో హెల్ప్‌డెస్కును అందుబాటులో ఉంచాం. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్‌ల స్వీకరణ ఉంటుంది. ఒకే రోజు ఎక్కువ మొత్తంలో అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేసేందుకు వస్తే అభ్యర్థులకు స్లిప్‌లను కేటాయించి పూర్తి స్థాయి నామినేషన్లను స్వీకరిస్తాం. నామినేషన్‌ల స్వీకరణ, ఎన్నికల నిర్వహణలపై సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చాం.

– అమరేందర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ

# పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ హనుమంతు కే జెండగే


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే జెండగే

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 2 : అత్యవసర సర్వీసులకు చెందిన సిబ్బందికి ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హమనుంతు కే జెండగే తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో అత్యవసర విభాగాలకు చెందిన అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఫారమ్ 12 –డీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. సంబంధిత నోడల్ అధికారి ధ్రువీకరించి ఈ నెల 8 లోపు సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు పంపాలని సూచించారు. అనంతరం సిబ్బందికి రిటర్నింగ్ అధికారి కార్యాలయం, తేదీ, సమయం సూచిస్తూ మెసేజ్ వస్తుందని, తద్వారా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శేఖర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.


బీబీనగర్‌లో వివిధ పార్టీల యువకులను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బొక్క జైపాల్‌రెడ్డి, రాచమల్ల శ్రీనివాసులు

### బీఆర్‌ఎస్‌లో చేరికలు

బీబీనగర్, నవంబర్ 2 : మండల పరిధిలోని పెద్దపలువుతండాకు చెందిన 40 మంది కాంగ్రెస్, బీజేపీ యువకులు గురువారం మండల కేంద్రంలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నరేశ్‌నాయక్, రమేశ్ నాయక్, బాలాజీ, శ్రీకాంత్, సంతోష్, రవి, నరసింహ, రాజేశ్, సంతోష్, రాజు, సాయి, రాకేశ్, మున్న, సుమన్, శ్రీకాంత్, రవి, నాగరాజు, శ్రీధర్, బన్నీ ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఆకుల ప్రభాకర్, యువజన నాయకులు జడల యషీల్‌గౌడ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మంచాల రవికుమార్, పెద్దపలుగు తండా సర్పంచ్ బర్మావత్ బుచ్చాలునాయక్, దేవరకొండ వేణుగోపాల్, విజయ్‌భాస్కర్‌గౌడ్, గుంటిమిది అశోక్, రమేశ్, శంకర్‌నాయక్, పాండు, బుచ్చా నాయక్, వీరానాయక్, దస్రు పాల్గొన్నారు

# గడపగడపకూ సంక్షేమ పథకాలు

- అన్నివర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి
- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- బొల్లేపల్లిలో ఇంటింటి ప్రచారం


భువనగిరి కలెక్టరేట్ : బొల్లేపల్లిలో గోద శ్రీనివాస్‌గౌడ్‌ను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 2 : నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బీఆర్‌ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారిని, సంక్షేమ పథకాలు అందని గడప లేదని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని బొల్లేపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దళితబంధు పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలోని ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తారని తెలిపారు. అభివృద్ధిలో మన రాష్ట్రం దేశంలోనే ముందంజలో ఉందని చెప్పారు. మరోసారి కారు గుర్తుపై ఓటేసి తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చేస్తానన్నారు. అనంతరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోద శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో 100మంది కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జనగాం పాండు, నీల ఓంప్రకాశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు అతికం లక్ష్మీనారాయణగౌడ్, ఎడ్ల సత్తిరెడ్డి, బల్గూరి మధుసూదన్‌రెడ్డి, జక్క రాఘవేందర్‌రెడ్డి, సందెల సుధాకర్, ర్యాకల శ్రీనివాస్, సామల వెంకటేశ్, సిలువేరు మధు, ప్రవీణ్, గోద శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ కుట్రలకు రోజులు దగ్గరపడ్డాయి

భూదాన్‌పోచంపల్లి : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కట్రలకు రోజులు దగ్గరపడ్డాయని, ప్రజలు ఓటుతోనే సమాధానం చెబుతారని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గౌస్‌కొండలో కాంగ్రెస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు వాకిటి జంగారెడ్డి ఆధ్వర్యంలో 50 మంది కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో దోసపాటి కృష్ణ, కొయ్యడ నరసింహ, బాలరాజు, లింగాల శంకర్, ఊశయ్య, పద్మయ్య, దుబ్బాక ఐలయ్య, మల్లేష్, రాజు, ప్రకాశ్‌రెడ్డి, భాను, శ్రీను, వెంకటేశ్, యాదయ్య ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు బాలనరసింహ, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, జిల్లా డైరెక్టర్ గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ ఫకీరు లావణ్యాదేవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వాకిట బాల్‌రెడ్డి, నాయకులు గొంగిడి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం బాల్‌రెడ్డి, నాంపల్లి రవీందర్‌రెడ్డి, మునుకుంట్ల దేవేందర్, పోచయ్య పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనితారెడ్డి


మొగిలిపాకలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనితారెడ్డి

వలిగొండ, నవంబర్ 2 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని సతీమణి వనితారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మొగిలిపాక, అక్కంపల్లి, వేములకొండలో బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ పనుమటి మమతానరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, సర్పంచ్ ముద్దసాని శశికళారెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి, మొగిళ్ల శ్రీనివాస్, సాగర్‌రెడ్డి, మాద శంకర్‌గౌడ్, మొగిలిపాక రమేశ్, జక్కల శంకరయ్య, జక్కల భిక్షపతి, విష్ణు, భిక్షపతి, మద్దెల మంజుల, సర్పంచ్ గుడిసె రాజేశ్వరీనర్సింహ, నిమ్మల శ్రీనివాస్, శంకర్‌బాలరాజ్, కేశబోయిన లక్ష్మయ్య, ఎర్ర మహేందర్, బాల్‌రెడ్డి, ఎర్ర శ్రీకాంత్, సాయిని నాగేశ్, బోడ లక్ష్మమ్మ బాలయ్య, ఎంపీటీసీ సామ రాంరెడ్డి, కేశిరెడ్డి జనార్దన్‌రెడ్డి, నల్లబోలు నర్సింహ, ఏనుగు అంజిరెడ్డి, కీసర్ల సత్తిరెడ్డి, ఆకుల వెంకన్న పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం


చిన్నరావులపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

బీబీనగర్, నవంబర్ 2 : మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలో పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డికి మద్దుతగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్దించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బక్కన్న బాలమని దేవదాస్, గ్రామశాఖ అద్యక్షుడు బెజవాడ సతీష్, బిఆర్‌ఎస్ నాయకులు తలబోయిన నిఖిల్, వేణు, కొమిరె శ్రీకాంత్, వడకాల శివ, తదితరులు పాల్గొన్నారు.

### నేడు భువనగిరిలో ఎమ్మెల్యే ప్రచారం

భువనగిరి అర్బన్, నవంబర్ 2 : పట్టణంలో 6, 7 వార్డుల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శుక్రవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమ్యే ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు, పాల్గొనాలని కోరారు.

### అక్రమ మద్యం నియంత్రణకు 'వెరిట్' యాప్

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 2 : ఎన్నికల కమిషన్ నింబంధనల ప్రకారం.. అక్రమ మద్యం రవాణాను అరికట్టడం, మద్యం వాస్తవికతను తెలుసుకోవడానికి వేరిట్(verit) యాప్ రూపొందించినట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేరిట్ యాప్ ద్వారా మద్యం బాటిల్ రాష్ట్రానికి చెందినదా కాదా తెలుసుకోవచ్చునని, లిక్కర్ బాటిల్ పై క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఏ ప్రాంతానిదో తెలుస్తుందని పేర్కొన్నారు. నాన్ డ్యూటీ లిక్కర్, నకిలీ లిక్కర్ తెలుసుకోవచ్చునని తెలియచేస్తూ వేరిట్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఫిర్యాదులకు 1800–425–2523 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు.

### నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

భువనగిరి అర్బన్, నవంబర్ 2 : పట్టణంలోని భువనగిరి డివిజన్ విద్యుత్ కార్యాలయంలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం జరుపుతున్నట్లు అసిస్టెంట్ డివిజినల్ ఇంజినీర్ ఆర్.ఆనంద్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు పాల్గొనాలని కోరారు.